ఓటు హక్కు కల్పనలో బిఎల్వోలదే కీలక పాత్ర

విశాలాంధ్ర - రాజానగరం : అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు కల్పించడంలో బిఎల్వోలు కీలక పాత్ర పోషించాలని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత అన్నారు. మండలం లోని పల్లకడియం గ్రామంలో శనివారం జరిగిన బిఎల్వో ఓటరు గుర్తింపు ఇంటింటి సర్వే ప్రక్రియను ఆర్డీవో చైత్ర వర్షిణితో కలిసి కలెక్టర్ మాధవి లత పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమ్మర్ స్పెషల్ రివిజన్ 2024లో భాగంగా ప్రతి ఒక్క ఇంటిని బూత్ స్థాయి అధికారులు సందర్శించి ఓటర్లను గుర్తించాలని సూచించారు.2024 లో సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఇంటింటికి తిరిగి ఓటరును గుర్తించి, వాస్తవంగా ఆ గృహంలో లేకపోతే ఫారం-8 ద్వారా మార్పులు, చేర్పులు చేయాలని స్పష్టం చేశారు. అనంతరం సచివాలయంలో ఓటరు జాబితా సవరణ మేరకు ఇంటింటి ఓటరు గుర్తింపు లో భాగంగా ఓటరు చేర్పిక, తొలగింపు డిజిటలైజేషన్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎ.చైత్ర వర్షిణి, తహశీల్దార్ పవన్ కుమార్, బి ఎల్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురులో ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవం

విశాలాంధ్ర - మామిడికుదురు : ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవం సందర్భంగా మామిడికుదురులో మండల ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అధ్వర్యంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కూడలి వద్ద ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫోటోగ్రాఫర్స్‌లని అన్నివిధాలా ఆదుకోవాలని, ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్పన రామకృష్ణ, ఎల్ ఫుల్లారావు, బొమ్మి రవి, తోలేటి బాబి, హీరూ, మల్లాడి అభిమన్యు, కె ఉమామహేశ్వరరావు, ఎల్ సుబ్రహ్మణ్యం, విప్పర్తి వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ సురేష్‌ను సత్కరించిన మండల సర్పంచ్‌లు

విశాలాంధ్ర - మామిడికుదురు : ఇటీవలే నగరం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పి.సురేష్‌ను శనివారం మామిడికుదురు మండల సర్పంచ్‌ల సమాఖ్య ఆధ్వర్యంలో పలువురు సర్పంచ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచులు సమాఖ్య తరఫున ఎస్ఐ పి. సురేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. సమాఖ్య అధ్యక్షులు అడబాల తాతకాపు, ఉపాధ్యక్షులు చెల్లుబోయిన శివరామ సుబ్రహ్మణ్యం, సెక్రెటరీ బల్ల శ్రీనివాస్, సుందరినీడి చిన్ని, గుబ్బల దుర్గా పండు, అల్లు విజయలక్ష్మి సురేష్, మద్దాల ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

గోకవరంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

విశాలాంధ్ర - గోకవరం : గోకవరం మండలం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 184వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి గోకవరం మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు

బాలు, మరో గౌరవ అధ్యక్షుడు గంధం బుజ్జి, గౌరవ సలహాదారులు తోలేటి రాంప్రసాద్, మరో గౌరవం సలహాదారులు గంగాధర్, ప్రెసిడెంట్ కొండలరావు కెమెరా సృష్టికర్త డాగురె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ముందుగా గోకవరం మండలం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ గంధం బుజ్జి మాట్లాడుతూ అందమైన జ్ఞాపకాలను పది కాలాలు పాటు పదిలంగా ఉంచేది ఫోటో అని. గత స్మృతులు నెమరు వేసుకోవడం ఫోటోలుతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షుడు కొండలరావు గౌరవ అధ్యక్షులు బాలు, మరో గౌరవ అధ్యక్షులు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం విజయవంతం

విశాలాంధ్ర - సీతానగరం: మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. మండలంలో చినకొండేపూడి గ్రామంలో గల శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి కళ్యాణమండపంలో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. దీనిని అఖిల భారత చిరంజీవి యువత సీతానగరం మండలం వారు చిరంజీవి జన్మదినం పురస్కరించుకొని మెగా రక్త దాన శిబిరం నిర్వహణ చేశారు. దీనిలో సుమారు 100 మంది కుల మత పార్టీ ప్రాంతాలకు అతీతంగా చిరంజీవి అభిమానులు స్వచ్ఛందంగా వచ్చి రక్త దానం చేసి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఓర్వలేక బురదజల్లుతున్న ప్రతిపక్షాలు

విశాలాంధ్ర-అనపర్తి: రాష్ట్రంలో ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అమలు చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురద జల్లు తున్నాయని అటువంటి అసత్య ప్రచా రాలు తిప్పికొట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో జె సి ఎస్ మండల ఇన్‌చార్జిలు, సచివాలయ కన్వీనర్లు, నాయకులతో ఏర్పాటుచేసిన వర్క్ షాపులో ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వరుపుల సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ జెసిఎస్ మండల ఇన్చార్జిలకు, సచివాలయ కన్వీనర్లకు ఇచ్చిన మాట ప్రకారం భీమా సదుపాయం కల్పించబోతున్నామని త్వరలో గృహ సారధులకు కూడా భీమా సదుపాయం కల్పించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), ఎఎంసి చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి(సత్తిబాబు) తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర - కరప : ఉద్యమకారుడు, ప్రజా గాయకుడు, బూర్జువా వర్గాలను తన గళంతో గడగడలాడించిన ధీశాలి, గద్దర్ మరణం బడుగు బలహీన వర్గాలకు తీరనిలోటని కరప మండల అంబేడ్కర్ జవదూత సేవా సంఘం అధ్యక్షులు చిన్నం వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. కరప మండలంలో గద్దర్ సంతాప సభకు వివిధ గ్రామాల సర్పంచులు మండల నాయకులు పాల్గొని

ఘనంగా నివాళులర్పించారు. వాలింగ గ్రామ సర్పంచ్ సభలే నీలిమ రాజేష్, కరప గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి లోహిదాస్, మాత అప్పారావు, జిబావారం సర్పంచ్ రొక్కాల గనిరాజు మారేళ్ల వెంకటరమణ, సాదే వీరరాఘవులు, వజ్రపు కామేశ్వరరావు, శుభమహేశ్వరరావు, సోనీ, కిషోర్, నూకరాజు, కరప అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సంతాప సభలో పాల్గొని గద్దర్‌కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అమలాపురంలో ఘనంగా ఫోటో గ్రాఫర్స్ డే

విశాలాంధ్ర - అమలాపురం : డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని అమలాపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమలాపురం పట్టణ సిఐ దుర్గా శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక గడియార స్తంభం సెంటరులో జెండా ఆవిష్కరించి అనంతరం కెమెరా సృష్టి కర్త డాగురేకి చిత్ర పటానికి పూలమాలతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల

ఐక్యతను కొనియాడారు. అనంతరం అమలాపుంలో ఇటీవల మరణించిన కె. విఆర్ స్టూడియో రాజు కుటుంబానికి 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం సిఐ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఖజా బాబు, సివి రావు, ప్రెసిడెంట్ గెద్దం సురేష్ కుమార్, సెక్రెటరీ దొరబాబు, వైస్ ప్రెసిడెంట్ మనోజ్ కుమార్, ట్రెజరర్ గోపికృష్ణ అమలాపురం అసోసియేషన్ ప్రెసిడెంట్ నగేష్, పిఆర్‌ఓ సత్య ప్రసాద్, సూర్య లాబ్ ధనరాజు, చింతపల్లి శ్రీను, పొట్టు పోతు నాగు, మండల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని రక్షించండి - దేశాన్ని కాపాడండి

- సీపీఐ బస్సుయాత్రను జయప్రదం చేయండి : సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు
- బస్సు యాత్రకు జట్ల సంఘం రూ.50 వేల విరాళం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : రాష్ట్రాన్ని రక్షించండి, దేశాన్ని కాపాడండి అంటూ సీపీఐ చేపట్టిన బస్సు యాత్రకు జట్ల సంఘం నాయకులు రూ.50 వేలు విరాళం అందజేశారు. పాలకులు నియంతలైతే ప్రజలు బానిసలుగానే మిగులుతారు అని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అన్నారు. రాష్ట్రాన్ని రక్షించండి - దేశాన్ని కాపాడండి నినాదంతో సీపీఐ చేపట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాలుగు సంవత్సరాలుగా రివర్స్ పాలన సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి అటకెక్కిందని, వ్యవసాయ, పారిశ్రామిక, నీటి పారుదల రంగాలు నిర్వీర్యమయ్యాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చేది గోరంత దోచుకొనేది కొండంత అన్నారు. ఏపీ అప్పు పది లక్షల కోట్లకు చేరిందని అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి విద్యుత్ చార్జీలను 8 దఫాలుగా పెంచి పేదలపై 50వేల కోట్లను గుది బండగా మోపిందన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ హామీని తుంగలో తొక్కి నిరుద్యోగాన్ని పెంచుతున్నా రన్నారు. 32 మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రం అమ్మాలని చూస్తుంటే జగన్ సర్కార్ నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బస్సు యాత్రకు రాజమండ్రి జట్ల సంఘం అధ్యక్షులు కె. రాంబాబు, కార్యదర్శి సప్ప రమణ 50 వేల రూపాయలు జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, నగర కార్యదర్శి వి. కొండలరావుకు అందచేశారు.

మొక్కల పంపిణీ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో స్థానిక క్రేగ్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత ఫల మొక్కలు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు డాక్టర్ కృతికా శుక్లా, కాకినాడ పట్టణ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా మాట్లాడుతూ కాకినాడ పట్టణాన్ని క్లీన్, గ్రీన్ గా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఏఐసీసీ) నేతృత్వంలో నేడు కాకినాడ పట్టణంలో సుమారుగా 11వేల మొక్కలను 450 పైన సంస్థలకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో మొక్కలు నాటి కొంత కాలం సంరక్షణ బాధ్యత తీసుకుంటే భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం అందించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రతి మండలానికి 10వేల మొక్కలు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కాకినాడ పట్టణ శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ కాకినాడ పట్టణంలో రూ.10 లక్షల విలువైన మొక్కలు పంపిణీ చేయడం శుభపరిణామం అన్నారు. కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షులు రీక్కీ గూటం, ప్రెసిడెంట్ జోసెఫ్ బెన్నీ, స్టీఫెన్ ఆనంద్, వివిధ క్రైస్తవ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

విశాలాంధ్ర - కిర్లంపూడి : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామ శివారులో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. కిర్లంపూడి ఎస్సై బి. ఉమామహేశ్వరావు తెలిపిన వివరాలు ప్రకారం కిర్లంపూడి మండలం జగపతినగరం నరసారావు కాలనీ చెందిన గొడుగుల దుర్గా మల్లేష్ (21), ఇసుకపల్లి బాల వీర వెంకట సత్య దుర్గా సాయి (15) శుక్రవారం రాత్రి పల్సర్ మోటార్ సైకిల్ పై ప్రత్తిపాడు వైపు వెళ్తున్నారు. వారి ముందు వెళ్తున్న లారీ నెమ్మది అవ్వడంతో ఎదురుగా వస్తున్న మరో ట్రాలీ లారీని వెనుక బాగం వైపు ఢీకొట్టి క్రింద పడిపోయారు. దీంతో ఇసుకపల్లి వీర వెంకటదుర్గా సాయి అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాల పాలైన దుర్గా మల్లేష్‌ను ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుచూ మృతి చెందినట్లు కిర్లంపూడి ఎస్సై ఉమామహేశ్వర తెలిపారు. ఇరు కుటుంబాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమామహేశ్వర తెలిపారు. శవ పరీక్ష అనంతరం మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

మేథ ఉత్సవాలకు గైట్ సన్నద్ధం



విశాలాంధ్ర - రాజానగరం : ఇంజనీర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని తమ కళాశాలలో జరగనున్న మేథ ఉత్సవాలకు సన్నద్ధం అవుతున్నమని గైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ పిఎంఎంఎస్ శర్మ , గైట్ డైరెక్టర్ డాక్టర్ పి.సుబ్బారాజు అన్నారు. మండలంలోని గైట్ కళాశాల నందు ఇందుకు సంబంధించిన గోడపత్రికలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గైట్ కళాశాల ప్రాగాణంలో సెప్టెంబరు 15 నుండి మేథ సాంకేతిక ఉత్సవాలు రెండు రోజులు పాటు ఘనంగా జరుగుతా యన్నారు.16వ తేదీన తమ కళాశాల పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మేధా సాంకేతిక ఉత్సవాల్లో భాగంగా జరగనున్న వివిధ పోటీలల్లో చేతులను ఎంపిక చేసి విజేతలను ఎంపిక చేసి గెలుపొందిన వారికి రెండు లక్షల రూపాయలు విలువైన బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు.ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 29 నుండి సెప్టంబర్ 10వ తేదీలోగా వెబ్ సైట్ లో తమ పూర్తి వివరాలు పొందపర్చలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గైట్ ప్రాంగణంలోని వివిధ కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎంవీ ఎస్ బాబు,డాక్టర్ ఎండి ధనరాజ్,డాక్టర్ పిజి రామానుజం, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎన్.లీలావతి డాక్టర్ ఎస్.విఎస్ఎన్ మూర్తి, డాక్టర్ ఎస్. శ్రీగౌరీ రెడ్డి,మేధా కన్వీనర్ డాక్టర్ వి.సుబ్రహ్మణ్యం కో-కన్వీనర్ డాక్టర్ డి. వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు,డీన్లు,వివిధ శాఖలధిపతులు తదితరులు పాల్గొన్నారు.

సత్వర అభివృద్ధికి నియోజకవర్గ స్థాయి సమీక్ష

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : నవరత్నాల్లో భాగంగా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను, అభివృద్ధి పనులు పారదర్శకంగా నియోజకవర్గ స్థాయిలో అమలు తీరును సమీక్షించడం జరుగుతోందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో రాజానగరం నియోజక వర్గ స్థాయి, జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం స్థాయి జిల్లా, నియోజక వర్గ, మండల స్థాయి అధికారులతో సంక్షేమ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో స్థానిక ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, జ్యోతుల చంటిబాబు, ఎంపి మార్గాని భరత్ రామ్, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, ఇతర అధికారులు, ఆయా నియోజక వర్గాల ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశంలో 10 అంశాల అజెండా అంశాలుగా సమీక్ష నిర్వహించారు.

ప్రశాంతంగా వార్డు సభ్యుల ఉప ఎన్నికలు

విశాలాంధ్ర - రాజానగరం : తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలంలోని కలవచర్ల, పల్లకడియం గ్రామాలలో శనివారం జరిగిన వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. పల్లకడియం గ్రామ పంచాయతీలో 4వ వార్డు,కలవచర్ల గ్రామ పంచాయతీలో 12వవార్డుతో పాటు తోకాడ, నరేంద్రపురం, తుంగపాడు గ్రామాల్లో ఇటీవలే ఏర్పడిన ఖాళీలు భర్తీ చేసేందుకు ఉప ఎన్నికల పర్వంనికు శ్రీకారం చుట్టగా, వాటిలో తోకాడ, నరేంద్రపురం, తుంగపాడు గ్రామాల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థులు ఇప్పటికే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన పల్లకడియం గ్రామంలో వైసిపి బలపరిచిన అభ్యర్థి పెద్యల అరుణ,కలవచర్ల గ్రామ పంచాయతీలో ఉప ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి తాతపూడి సత్యవతి విజయం సాధించి విజయ కేతనం ఎగరవేశారు. దీంతో మొత్తం ఐదు స్థానాల్లో వైసీపీ హవా కొనసాగింది.

వార్డు సభ్యుల ఎన్నికలో సంక్షేమం కంటే మార్పునే కోరుకుంటున్న ఓటర్లు

విశాలాంధ్ర - గోపాలపురం : గోపాలపురం గ్రామపంచాయతీ కి జరిగిన వార్డు సభ్యుల ఉప ఎన్నికలో సంక్షేమానికంటే మార్పుకే ఓటర్లు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. శనివారం పెద్దగూడెం స్థానిక పెద్దగూడెంలోని ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్లో 12,16 వార్డులకు జరిగిన ఉప ఎన్నికలలో త్రిముఖ పోటీలో 12వ వార్డుకు కొల్లి పద్మావతికి 246 ఓట్లు రాగా ప్రత్యర్థి అభ్యర్థి షేక్ వహీదాపై177 రాగా (69)మెజార్టీ సాధించినట్లు,16వ వార్డుకు ముగ్గురు అభ్యర్థులు పోటీలో నిలవగా కొడవటి విజయ చంద్రబాబు252 ఓట్లు సాధించి తన సమీప ప్రత్యర్థి సనమండ్ర బాబురావు183 రాగా (69) ఓట్ల మెజార్టీతో విజయ్ చంద్రబాబు విజయం సాధించినట్లు రిటర్నింగ్ ఆఫీసర్ పి. సోమశేఖర్ తెలిపారు. అనంతరంగెలుపొందిన తెలుగుదేశం పార్టీ బలపరిచిన కొడవటి విజయ చంద్రబాబును, కొల్లి పద్మావతిని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మద్దిపాటి వెంకటరాజు, తెదేపా నాయకులుబాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

వార్డు ఉప ఎన్నికల్లో వైసీపీ హవా

విశాలాంధ్ర-అనపర్తి: అనపర్తి మండలం దుప్పలపూడిలో 2 వార్డులకు జరిగిన ఉప ఎన్నికల్లో వైసిపి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. ఒకటవ వార్డులో వల్లభ శెట్టి శివ పద్మిని 121, 9వ వార్డులో దొండపాటి మణికంఠ 135 ఓట్లు మెజార్టీతో టిడిపి అభ్యర్థులపై విజయం సాధించారు. రామవరంలో వైసిపి అభ్యర్థిని కర్రి రుక్మిణి వార్డు అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయం సాధించిన అభ్యర్థులను ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

ర్యాలి గ్రామంలో ఒకటో వార్డు సభ్యునిగా తుటారపు బాలసుబ్రహ్మణ్యం ఎన్నిక

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో ర్యాలి గ్రామ పంచాయతీ ఒకటో వార్డు సభ్యుని ఎన్నిక కొరకు శనివారం జరిగిన మధ్యంతర ఎన్నికలలో గౌను గుర్తుతో పోటీ చేసిన తుటారపు బాలసుబ్రహ్మణ్యం ఎన్నికైనట్లు స్టేజి 1 ఎన్నికల అధికారి కె.సూర్యనారాయణ తెలిపారు. మొత్తం ఎన్నికల ప్రక్రియను ఆర్డీఓ మేరుగ ముక్కంటి, ఎంపీడీఓ నాతి బుజ్జి, సీఐ రజనీ కుమార్, తహసీల్దార్ డీవీఎన్ అనిల్ కుమార్, ఎస్సై బివై కిరణ్ కుమార్ పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించారు. మొత్తం 666 ఓట్లకు గాను 486 ఓట్లు పోల్ కాగా, అందులో పేరిచెర్ల కిషోర్ వర్మ (ప్రెషర్ కుక్కర్ గుర్తు)కు 180 ఓట్లు రాగా, తుటారపు బాలసుబ్రహ్మణ్యం (గౌను గుర్తు)కు 305 ఓట్లు లభించాయి. ఒక ఓటు చెల్లని ఓటు కాగా నోటాకు ఒక్క ఓటు కూడా రాలేదని అధికారులు తెలిపారు. సహాయ ఎన్నికల అధికారి కె కృష్ణమాచార్యులు, ఈఓఆర్డీ చంద్రశేఖర్, పోలింగ్ అధికారులు, పోలీసు సిబ్బంది, అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు మరియు ఓటర్లు పాల్గొన్నారు.

ఐపంగిడిలో జనసేన జయ కేతనం

విశాలాంధ్ర-కొవ్వూరు : కొవ్వూరు మండలం పంగిడి గ్రామంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఎనిమిదో వార్డులో జరిగిన ఎన్నికలలో వైఎస్ఆర్సిపి అభ్యర్థి పోలిమాటి గంగమ్మ పై జనసేన పార్టీ అభ్యర్థి కొడమంచిలి నాగమణి 31 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మొత్తం 444 ఓట్లకు గాను 371 పోల్ కాగా జనసేన అభ్యర్థికి 199 ఓట్లు, వైసిపి అభ్యర్థికి 168 ఓట్లు లభించాయి.

27 ఓట్ల మెజారిటీతో దమ్మెన్ను వార్డు విజేత మట్టపర్తి

విశాలాంధ్ర - ఉంగ్రాజవరం: తూర్పుగోదావరి జిల్లా, ఉంగ్రాజవరం మండలం దమ్మెన్ను గ్రామ పంచాయతీ 9 వ వార్డుకు శనివారం జరిగిన ఉప ఎన్నికలో మట్టపర్తి అచ్యుత రామన్న విజయం సాధించినట్లు రిటర్నింగ్ అధికారిణీ కే సరోజిని ప్రకటించారు. లెక్కింపు అనంతరం విజేతకు ఆమె ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజేత అచ్యుత రామన్న తన గెలుపుకు సహకరించిన నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావును వేలివెన్నులో ఆయన నివాసం వద్ద కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రకటన

నా క్లయింటు అయిన తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్, ధవళేశ్వరం, కొత్తపేట వీధి కాపురస్తులు మాత **కమల రత్న కుమారి**, భర్త: **వీరవెంకట సత్యనారాయణ** యిచ్చిన సంజాయిషీపై యావన్మందీ ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా...

నా క్లయింటుకు పిన తండ్రి గారైన **మాత జయచంద్ర గారు ది.11-11-2018వ** సం॥రం తేదీన వ్రాయించి యిచ్చిన వీలునామా రీత్యా మాకు సంక్రమించిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని, వాయొక్క హక్కును కప్పిపుచ్చి సానంపూడి జీవన్ కుమార్, తండ్రి రవికుమార్ హైదరాబాదు వాస్తవ్యులు మరియు రాట్నాల సంతోష్, తండ్రి: గంగాధరరావు, లాలాచెరువు, రాజమండ్రి వాస్తవ్యులు యిరువురూ కుమ్మక్కై అయి వారికి ఏవిధమైన హక్కు లేకపోయిననూ సదరు షెడ్యూలు ఆస్తిని యితరులకు అమ్మివేయుటకు ప్రయత్నించుచున్నారు.

నేను వారిపై మహారాజశ్రీ రాజమహేంద్రవరం 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు ఓ.యస్.నెం.58/2023రు దాఖలు చేసి ఐ.ఏ.నెం.468/2023 దాఖలు చేసి వారిపై ఇంజంక్షన్ ఉత్తర్వులు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావా మరియు ఇంజంక్షన్ పిటీషన్ విచారణలో యున్నది. సదరు దావా విషయములు కూడా పైవారలు కప్పిపుచ్చి షెడ్యూలు ఆస్తిని అన్యాక్రాంతము చేయుటకు ప్రయత్నించుచున్నారు. కావున యిందు మూలముగా ఎవ్వరునూ కూడా షెడ్యూలు ఆస్తిపై పైన తెలియచేసిన వ్యక్తులతో లావాదేవీలు జరుపరాదని హెచ్చరించడమైనది. ఒక వేళ దీనిని అతిక్రమించిన ఎడల నా క్లయింటు అయిన మాత కమల రత్న కుమారికి ఏ విధమైన సంబంధము లేదు మరియు సదరు లావాదేవీలు నా క్లయింటును బైండు చేయవు.

ఆస్తి షెడ్యూలు : తూ.గో.జిల్లా రాజానగరం మండలం, రాజానగరం సబ్‌రిజిస్ట్రారు, లాలాచెరువు గ్రామ పంచాయితీ, పాలచర్ల రెవిన్యూ గ్రామం, ఆర్.యస్.నెం.472, భూమి విభజించగా ఏ.పి.హౌసింగ్ బోర్డు, తాడేపల్లిగూడెం లే-అవుట్ ప్లాన్ ఫేజ్-5, యం.ఐ.జి.363, చ.గ.279.58లు లేదా 233.75 చె. స్థలం మరియు ఆర్.సి.సి.డాబా ఇంటి డోరునెం. 1-531, 673.52 స్క్వేర్ ఫీట్ ప్లింత్ ఏరియా గల బిల్డింగునకు హద్దులు, కొలతలు వివరములు:
తూర్పు: యం.ఐ.జి. ఇంటి నెం.364 ఫేజ్-5, డో.నెం.1-550 అ.45.9లు
దక్షిణం: 30 అడుగులు వెడల్పు గల రోడ్డు అ.55.0లు
పడమర: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు అ.45.9.లు
ఉత్తరం: యం.ఐ.జి. ఇంటి నెం.364, ఫేజ్-5, డో.నెం.1-552 అ.55.0లు
సదరు హద్దుల మధ్యస్థమైన బిల్డింగు మరియు యావత్తు యీజిమెంటు హక్కులతో సహా...

అల్లంకి శివప్రసాద్
రాయుడు నారాయణరావు
వాది తరుపు న్యాయవాదులు
రాజమహేంద్రవరం ఆర్యాపురం, రాజమహేంద్రవరం
తేది.20-8-2023 సెల్.9849135805

విశాలాంధ్ర గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

మిరప నాట్లు ప్రారంభం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం పల్లంట్లలో మిరప తోట నాట్లు ప్రారంభమయ్యాయి. ప్రతి సంవత్సరం ఆగస్టు 15 తర్వాత మిరప నాట్లు వేయటం ఆనవాయితీ. నాణ్యమైన మిరప ఉత్పత్తికి పల్లంట్ల లక్ష్మీపురం ,కురుకూరు గ్రామాలు ప్రసిద్ధి. ఈ గ్రామాలలో స్వయంగా నారు పెంచి రైతులు మిరప తోటలు వేస్తారు. ఏ విధమైన రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడకుండా సేంద్రియ ఎరువులతో మిరప తోటలు పెంచడం ఈ ప్రాంత రైతులకు వెన్నతో పెట్టిన విద్య. దేశవాళీ మిరప సాగు చేయటంలో పల్లంట్ల రైతులది అందె వేసిన చేయి. దాదాపు మూడు నెలలపాటు ఎంతో కష్టపడి ఏ విధమైన పురుగుమందులు వాడకుండా మిరపను ఉత్పత్తి చేస్తారు. రైతులు పండించిన మిరప ఇతర జిల్లాలకు, ఇతర దేశాలకు కూడా ఎగుమతి అవుతుంది. దేశవాళీ మిరప కాయలతో పట్టిన పచ్చళ్ళు సంవత్సర కాలం పాటు నిల్వ ఉండటంతో వినియోగదారులు పల్లంట్ల వచ్చి స్వయంగా మిరపకాయలు కొనుగోలు చేస్తారు. కారం నల్లబడకుండా నిల్వ ఉండటం వలన వినియోగదారులు కారానికి పనికొచ్చే మిరపకాయలు కూడా కొనుగోలు చేస్తారు. గత వేసవిలో కిలో 600 నుండి 800 రూపాయలు కూడా అమ్మకం జరిగేది. పశువుల ఎరువు వేసి మిరపకాయలు పండించటం వలన పల్లంట్ల మిరపకాయకు మంచి డిమాండ్ ఉంటుంది. దాదాపు 600 ఎకరాలలో మిరప నాట్లు వేస్తున్నారు.

భారీ స్థాయిలో గంజాయి స్వాధీనం

ఇద్దరు నిందితుల అరెస్ట్, కంటైనర్ సీజ్

విశాలాంధ్ర - ఆలమూరు : భారీ స్థాయిలో అశోక్ లైలాండ్ కంటైనర్‌లో సినీ ఫక్కీలో తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. లారీ కంటైనర్ లోని డ్రైవర్ క్యాబిన్ పై ఎవ్వరికీ అనుమానం రాకుండా ప్రత్యేకంగా తయారు చేయించిన బాక్సుల్లో గంజాయి బస్తాలు నింపిన తీరు పోలీసులను సైతం విస్మయ పరిచింది. ఆలమూరు ఎస్సై ఎస్. శివ ప్రసాద్ కథనం ప్రకారం కొత్తపేట డీఎస్పీ కెవి రమణ ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు 216ఏ నెంబరుగల జాతీయ రహదారిలోని జొన్నాడ వద్ద శనివారం రావులపాలెం సీఐ ఎన్. రజనీ కుమార్, ఎస్సై శివ ప్రసాద్ నేతృత్వంలో పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో విశాఖపట్నం జిల్లా ఏజన్సీ ప్రాంతం నుంచి మహారాష్ట్రలోని ముంబైకి 17 బస్తాల్లో తరలిస్తున్న సుమారు 10 లక్షల విలువచేసే 342.45 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తరలింపులో కీలక పాత్ర పోషించిన సునీల్ అప్పా బోరాడి, ఇస్లాం నయిమొహిద్దీన్ షేక్‌ను అరెస్ట్ చేసి అశోక్ లైలాండ్ కంటైనర్‌ను సీజ్ చేసి, 3 సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దొడ్డిదారిన అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలన్న దుర్బుద్ధితో ఈగంజాయి అక్రమ రవాణా మార్గాన్ని ఎంచుకున్నట్లు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో నిందితులు ఇద్దరూ అంగీకరించారు. ఈమేరకు ఎస్సై కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్థాయి దిగజారి మాట్లాడిన చంద్రబాబు

విశాలాంధ్ర - అమలాపురం : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పర్యటనలో తనస్థాయి దిగజారి మాట్లాడారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ నిశితంగా విమర్శించారు. శనివారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా మూడు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం అమలాపురం బహిరంగ సభలో 14 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు దిగజారే విధంగా మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అమలాపురంలో నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ నిర్మాణంలో దాదాపు 47 ఎకరాల భూమి కొనుగోలు రైతులకు దాదాపు 55 లక్షలు ఇచ్చి మిగిలిన సొమ్మును వైసిపి నాయకులు దోచుకున్నారని నిరాధారమైన అవినీతి ఆరోపణలను చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దళితులకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, దళితుల్లో హోం మంత్రి, ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికు మాత్రమేనని అన్నారు. వెనుకబడిన తరగతుల విద్యార్థుల విద్య అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమల్లో భాగంగా అమ్మవడి, జగనన్న విద్యా కానుక, జగనన్న వసతి దీవెన, జగనన్న గోరుముద్ద పథకాలు సంక్షేమ కార్యక్రమాల ద్వారా దళితులను ఆదుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తుని నియోజకవర్గ పరిశీలకులు చెల్లుబోయిన శ్రీనివాస రావు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ కలెక్టర్‌గా సర్పంచ్ కుమారుడు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం మండల పరిధిలోని ఆనాతవరం గ్రామ సర్పంచ్ కుమారుడు గ్రూప్ 1 ఫలితాల్లో 5వ ర్యాంక్ సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారు. ముమ్మిడివరం మండలం ఆనాతవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ మిమ్మితి చిరంజీవి, కాంతకుమారి దంపతుల కుమారుడు భాను ప్రకాష్ రెడ్డి గురువారం ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాల్లో భాను ప్రకాష్ రెడ్డి 5వ ర్యాంక్ సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికయ్యారు. జనరల్ కేటగిరీలో భాను ప్రకాష్ రెడ్డి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపీక కావడంపట్ల కుటుంబ సభ్యులు, స్థానికులు, ప్రజలు, నాయకులు తదితరులు అభినందించారు.

సచివాలయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని కాండ్రేగుల, రామవరం గ్రామాల్లో రు.40 లక్షల చొప్పున ఉపాధి హామీ నిధులతో నూతనంగా నిర్మించిన సచివాలయాలను ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు శనివారం ప్రారంభించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తు న్నారన్నారు. సచివాలయ సిబ్బంది ద్వారా సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు అత్తులూరి నాగబాబు, తోట రవి, ఎఎంసి చైర్మన్ జనపరెడ్డి బాబు, కాండ్రేగుల సర్పంచ్ బొదిరెడ్డి చక్రరావు, వైసిపి నాయకులు ఒమ్మి రఘురామ్, తోట గాంధీ, ఇళ్ళ అప్పారావు, వత్సవాయి సత్యనారాయణ రాజు, ఒంటిపల్లి రామన్న దొర తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్ అమ్మోనియాకు గోదావరి జలాలు తరలిస్తే త్రాగునీరు కరువు

విశాలాంధ్ర - కాకినాడ : ఎన్ఎఫ్‌సిఎల్ యాజమాన్యం ప్రజా ప్రయోజనాలను ఫణంగా పెట్టి మూడు దశాబ్దాల క్రితం ప్రజల నుండి ప్రభుత్వసేకరణ పేరిట ఉదారంగా దారాదత్తమైన భూముల అమ్మకానికితెగబడు తున్న తీరువలన నగరానికి, జిల్లాప్రజలకు తీరని నష్టం ఎదురవుతుందని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. కాకినాడసముద్ర తీరంలో ఎన్ఎఫ్‌సిఎల్ (నాగార్జున ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్ లిమిటెడ్) ఏర్పాటుకు 1992-98 ప్రాంతాల్లో అప్పటి ప్రభుత్వం 1127 ఎకరాల భూమిని సేకరించి అప్పగించగా ఇప్పుడు గ్రీన్ కోకు అమ్ముకుంటూ యూరియా ఉత్పత్తిని ఆపివేసి గ్రీన్ అమ్మోనియా తయారు చేసే ప్లాంటు ఏర్పాటు వలన కార్మిక ఉపాధి పోవడమే కాకుండా గ్రీన్ అమ్మోనియా తయారీకి గోదావరి జలాలు తరలిస్తే ప్రజలకు త్రాగు నీరు దొరకదన్నారు. ప్లాంటుకు చెందిన 338ఎకరాలు మినహాయించి మిగిలిన 789 ఎకరాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు.

కాండ్రేగుల 3వ వార్డు జనసేన కైవసం

విశాలాంధ్ర - పెదపూడి : మండలంలో కాండ్రేగుల గ్రామ 3వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికలో జనసేన పార్టీ మద్దతు తెలిపిన పేపకాయల ప్రవీణ్ విజయం సాధించారు. శనివారం జరిగిన ఈ ఎన్నికలలో 207 ఓట్లకు గానూ 155 ఓట్లు పోలవ్వగా ప్రవీణకు 135 ఓట్లు, టీడీపీ మద్దతుతో పోటీ చేసిన అభ్యర్థి సాయిరాంకు 20 ఓట్లు వచ్చాయి.

ముఖ్యమంత్రి జనరంజక పాలన

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదలకు నేరుగా లబ్ధి చేకూరే విధంగా ముఖ్యమంత్రి జగన్ జన రంజక పాలన చేస్తున్నారని పోలవరం శాసన సభ్యులు తెల్లం బాలరాజు పేర్కొన్నారు. గృహ సారధులు, కన్వీనర్ లతో పోలవరం నియోజకవర్గ స్థాయి జేసిఎస్ నమోదు శిబిరం కొయ్యలగూడెం మండలం సచివాలయల కోఆర్డినేటర్ నూకల రాము అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తెల్లం బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు అనేక విధాలుగా బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి గృహ సారధులకు, కన్వీనర్లకు బీమా కార్డులను బాలరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు గంజిమల రామారావు, పోలవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరేటి శాంత కుమారి సత్యనారాయణ, వైస్ చైర్మన్ తాడిగడప రామకృష్ణ, వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమాచార సాంకేతిక ప్రయోగశాల ప్రారంభం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: శ్రీవెంకటపతి రాజు ఎడ్యుకేషనల్ సొసైటీలో భాగంగా ఉన్న సాయి రాకేష్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ గవర వరంలో సమాచార సాంకేతిక కంప్యూ టర్స్ ప్రయోగశాలను శనివారం ఎడ్యుకేషనల్ సోసైటీ చైర్ పర్సన్ ఎస్ ఆర్ ఆర్ బి సుభద్ర దేవి, ఎస్ ఆర్ఆర్‌విబిపి నరసింహారాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలలో పుస్తక పఠననైపుణ్యంతో పాటు ప్రయోగాత్మక సృజనా త్మకత అభివృద్ధి పరచుటకు ఆధునికరించబడిన సైన్స్, గణిత, సమాచార సాంకేతిక కంప్యూటర్స్ ,ప్రయోగశాలల ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, జీవీ లక్ష్మి శ్రీనివాస్, సైన్స్ అండ్ మాథ్స్, కంప్యూటర్ అండ్ టెక్నాలజీ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల కడుపు కొట్టిన ముఖ్యమంత్రి జగన్

విశాలాంధ్ర-తణుకు: పట్టణంలోని అన్న క్యాంటీన్ మూసివేసి ముఖ్యమంత్రి జగన్ పేదల కడుపు కొట్టారని మాజీ శాసన సభ్యులు, తెదేపా తణుకు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆరిమిల్లి రాధాకృష్ణ విమర్శిం చారు. శనివారం పట్టణంలోని అన్నా క్యాంటీన్‌లో పేదలకు స్వయంగా ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ స్వయంగా పేదలకు వడ్డించారు. ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు సంకల్పించిన అన్నా క్యాంటీన్‌లు గత ప్రభు త్వంలో ఎంతోమంది పేదలకు ఆకలి తీర్చిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న కాంటీన్‌లను మూసివేసి పేదల కడుపు కొట్టిన తరుణంలో టిడిపి ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ లను నిర్వహిస్తున్నామన్నారు. శనివారం నిర్వహిస్తున అన్న క్యాంటీన్ కు అమెరికాలో ఉన్నటువంటి శ్రావణి, హర్ష వివాహ వార్షికోత్సవ సందర్భంగా శ్రావణి తండ్రి రాంబ్రహ్మం పేదల కొరకు ఉచితంగా అన్నదానం చేసినందుకు వారికి ధన్య వాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ ప్రధాన కార్యదర్శి, దాత జాస్తి రాంబ్రహ్మం చౌదరి, సుబ్బారావు, తాతపూడి మారుతీరావు, మల్లిన రాధాకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ ఫోటోగ్రాఫర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-భీమడోలు: వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా భీమడోలు సర్కిల్ ఫోటోగ్రాఫర్స్ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఫోటోగ్రఫీడే వేడుకలు ఘనంగా జరిగాయి. భీమడోలు సంత మార్కెట్ వద్దనున్న దాగూరే,కలామ్ వేదిక వద్ద ఫోటోగ్రఫీ సృష్టికర్త దాగూరే, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఫోటోగ్రాఫర్స్ సంఘం నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు శ్రీరామ్, గౌరవాధ్యక్షులు బ్రహ్మారావు మాట్లాడుతూ ప్రతిఒక్క ఫోటోగ్రాఫర్ కు ఈరోజు పండుగ రోజని, నేడు ఫోటోగ్రాఫర్స్ ప్రతిఒక్కరు ఫోటోగ్రఫీ ఆద్యులు దాగురేని స్మరించుకోవా లన్నారు. ఫోటోగ్రాఫర్స్ అందరు ఐక్యమత్యంగా మెలగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భీమడోలు సర్కిల్ ఫోటోగ్రాఫర్స్ సంఘ అధ్యక్షులు ద్రాక్షారపు శ్రీరామ్, గౌరవ అధ్యక్షులు పిల్లి బ్రహ్మారావు, అలజంగి రంగారావు, ఫోటోగ్రాఫర్స్ సంఘ జిల్లా ట్రెజరర్ పుల్లాభొట్ల రామ్మూర్తి, సంఘ సభ్యులు నరేష్, నాగరాజు, చిన్ని దుర్గేష్, సాయి, ప్రతాప్, రాంబాబు, సురేష్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర -ఏలూరు:సింధు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం ఎస్‌సిటి దంత వైద్యశాల, ఓల్డ్ ఎస్‌బిఐ బజార్ బ్రాంచ్ బిల్డింగ్ ఆవరణలో నిర్వహించారు. 72 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్లను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమం సింధు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జి. సింధూర ఆధ్వర్యంలో వై .భాను ప్రసాద్, మూడెడ్ల శైలజ, రాచమళ్ళ శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో నిర్వహించారు.

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -కైకలూరు : కైకలూరు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవ వేడుకను దాగురె విగ్రహం వద్ద నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించి అనంతరం సీనియర్ ఫోటోగ్రాఫర్స్‌కు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు ప్రెసిడెంట్ పి.సాగర్ బాబు తెలుపారు. అనంతరం సీనియర్ ఫోటోగ్రాఫర్ జాషువాకు సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్స్ టి.ఎన్ ఆచారి,కసగాల సుమంత్,తది తరులు పాల్గొన్నారు.

మారుజాతి అడవులను పరిశీలించిన ఫ్లయింగ్ స్క్వాడ్

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: మారుజాతి మొక్కలు పెరుగుదల బావుందని వైజాగ్ ఫ్లైయింగ్ స్క్వాడ్ రేంజ్ ఆఫీసర్ గంగ రాజు అన్నారు. శనివారం మండలం లోని పి. రాజవరం, కామయ్యపాలెం మారుజాతి అడుగులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల సంరక్షణ సక్రమంగానే ఉందని సిబ్బందిని అభినందించారు. పరిశీలించిన వివరాలను ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఎఫ్ఆర్ఓ శ్రీవాణి, జీలుగుమిల్లి గార్డు పరమేష్ ,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

రూపాలను జ్ఞాపకంగా ఉంచేది ఫోటోగ్రఫీ

విశాలాంధ్ర-ఆకివీడు : ఎన్నో విలువైన రూపాలను ఇప్పటికీ, ఎప్పటికీ,ఏనాటికి జ్ఞాపకంగా ఉంచేది ఫోటోగ్రఫీ అని ఆకివీడు ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శాలా నంద అన్నారు. శనివారం ఆకివీడు స్టేషన్ రోడ్ లో గల బేబీ షూట్ స్టూడియోలో184వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఆకివీడు ఫోటోగ్రాఫర్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 14 వ వార్డు కౌన్సిలర్ గేదెల అప్పారావు మాట్లాడుతూ ఎన్నో విలువైన జ్ఞాపకాలను మన కళ్ళ ముందు ఉంచేది ఫోటోగ్రఫీ అని అన్నారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ జాకస్ మండే దాగ్యూరె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సీనియర్ ఫోటోగ్రాఫర్లను సన్మానించారు . ఈ కార్యక్రమంలో బండారు నరసింహారావు, మానుకొండ నోబుల్, కట్టా కళ్యాణ్, ఉన్నం ప్రసాద్ బాబు, జోగి ఉదయ్ శంకర్, కట్టా అంజి, గౌస్, రమేష్, బండారు ఆదిత్య, రాము తదితరులు పాల్గొన్నారు.

రాజీయే రాజ మార్గం

విశాలాంధ్ర -భీమవరం: ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు, పశ్చిగోదావరిజిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్, భీమవరం మూడవ అదనపు జిల్లా జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్ పర్సన్ పి. శ్రీ సత్యాదేవి సూచనలతో భీమవరం మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో సెప్టెంబర్ 9వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులందరు సద్వినియోగం చేసుకోవాలని భీమవరం మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.సురేష్ బాబు కోరారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోర్టులో కేసులు నడిపించుకుంటే ఇరు పార్టీల్లో ఒకరు గెలవడం ఒకరు ఓడిపోవడం జరుగుతుందని అదే లోక్ అదాలత్ లో ఇరువురు గెలిచినట్లేనని తెలిపారు. కక్షిదారులు రాజీ మార్గాన్ని ఎంచుకుంటే వారి సమయం, ధనము వృధా కాకుండా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో భీమవరం రూరల్ సిఐ నాగప్రసాద్, కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మానవుల జీవితంతో విడరాని బంధం ఫోటోగ్రఫీ

విశాలాంధ్ర - కలిదిండి: ప్రస్తుత ప్రపంచంలో ఫోటోగ్రఫీ మానవుల జీవితంతో విడరాని బంధం ఏర్పడిందని కలిదిండి మండల ఫోటోగ్రాఫర్స్ సంఘం అధ్యక్షులు ఎస్.వి శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక మార్కెటింగ్ యార్డులో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రఫీ ఆద్యుడైన లూయిస్ జాక్విస్ మ్యాండి దాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ చరిత్రకు సాక్ష్యంగా గతాన్ని గుర్తు చేసే ఆనందంతో పాటు ఆహ్లాదాన్ని ఫోటోలు అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కె. విక్టర్ బాబు, ఉపాధ్యక్షులు డి. వీర్రాజు, కోశాధికారి పి. దుర్గారావు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యనభ్యసించాలి

విశాలాంధ్ర -భీమవరం: సమాజంలో మానవ విలువలు ఎంతో ఉన్నతమైనవని వాటిని విద్యార్థులు తమ జీవితంలో భాగం చేసుకోవాలని నన్నయ్య యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.కమల కుమారి అన్నారు. శనివారం బి.వి.రాజు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధ్వర్యంలో మానవతా విలువలపై జరిగిన సదస్సులో ఆమె కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యనభ్యసించి జీవితం ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.ఆర్. కృష్ణంరాజు, వైస్ ప్రిన్సిపాల్ సి.హెచ్. సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

రావిచర్లలో మన మట్టి -మన దేశం

విశాలాంధ్ర -నూజివీడు : నూజివీడు మండలంలోని రావిచర్ల గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా మన మట్టి -మన దేశం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మొదటగా సచివాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, దేశభక్తి గీతాలు ఆలపించారు. ఎన్ ఎస్ ఎస్ ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ విద్యార్థులు సిబ్బందితో గ్రామపంచాయతీ స్థాయి, రక్షణ సిబ్బందికి సన్మానం చేయించి అనంతరం పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో 150 మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను చేపట్టినట్లు తెలిపారు. ముందు తరాలకు హరితవనాలను అందించవలసిన బాధ్యత నేటి తరం పై ఉందన్నారు.

ఆర్థిక స్తోమత లేని కక్షిదారులకు ఉచిత న్యాయం

విశాలాంధ్ర -చింతలపూడి : న్యాయవాదుని నియమించుకునే ఆర్థిక స్తోమత లేని వారికి, శిక్ష పడిన ముద్దాయిలు వారి కేసులు పై కోర్టులో అపీలు చేసుకొనుటకు తగిన ఆర్థిక స్తోమత లేకపోతే కోర్టు ద్వారా ఉచిత న్యాయం ద్వారా న్యాయవాదని ఏర్పాటు చేస్తారని జూనియర్ సివిల్ జడ్జి సి మధుబాబు తెలిపారు. శనివారం స్థానిక సబ్ జైలును మండల న్యాయ సేవల కమిటీ సందర్శించింది. ముద్దాయిలకు అందుతున్న ఆహార, వసతి, వైద్య సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ ముద్దాయిలు తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని కష్టపడే తత్వం అలవాటు చేసుకుని జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైలు పర్యవేక్షకులు గోలి వెంకటేశ్వరరావు,న్యాయవాదులు బల్లా ఏసు పాదం, జైలు పారా లీగల్ వాలంటీర్స్ అక్బర్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ ద్వారా గర్భవతులకు స్కానింగ్

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ నుండి ఐదు నెలలు నిండిన ప్రతి గర్భిణీలకు స్కానింగ్ నిమిత్తం రూ.1100 విడుదల చేసిందని జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డి. మహేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్కానింగ్ ద్వారా తల్లి గర్భంలో ఉన్న బిడ్డ అవయవాల పనితీరు,లోపాలు, స్థితి ముందుగానే తెలుసుకునే వీలుంటుందని తెలిపారు.ఈ అవకాశాన్ని ఆరోగ్యశ్రీ అనుమతి పొందిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో వినియోగించుకునే అవకాశం ఉందని, కావున ప్రతి గర్భిణీ స్త్రీ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు.

18 ఏళ్ళు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని జంగారెడ్డి గూడెం ఆర్‌డిఓ ఝాన్సీ రాణి తెలిపారు. బొర్రంపాలెం సచివాలయం 1ను సందర్శించి ఓటర్ల జాబితాను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఎల్ఓ లు ప్రతి ఇంటికి వెళ్ళి ఓటర్లు వివరాలు తెలుసుకోవాలని ఆమె తెలిపారు. 18 ఏళ్ళు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించి మరణించిన వారి పేర్లు ఓటర్ల జాబితా నుండి తొలగించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జె. సుబ్బారావు, పంచాయతీల విస్తరణ అధికారి రామకృష్ణ, వీఆర్వో సుబ్బారావు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మోనో క్రోమ్ ఛాయాచిత్రం అవార్డు అందుకున్న ఫోటోగ్రాఫర్ సలాది కృష్ణ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రపంచఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమీ వారు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి నిర్వహించిన ఫోటో కాంపిటీషన్‌లో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు చెందిన ఈశ్వర్ స్టూడియో అధినేత సలాది కృష్ణ తీసిన మార్నింగ్ డ్యూటీ అనే మోనోక్రామ్ ఛాయా చిత్రం అవార్డు కి ఎంపికైన సందర్భంగా శనివారం విజయవాడ పింగళి వెంకయ్య రోటరీ ప్లాటినం జూబ్లీ సెంటర్ ఆడిటోరియంలో అవార్డ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు సమక్షంలో ఫోటోగ్రాఫర్ సలాది కృష్ణ అవార్డు అందజేశారు

ఘనంగా సురేష్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : మాదిగ రాజకీయ పోరాట సమితి యువసేన రాష్ట్ర అధ్యక్షులు బొమ్మి సురేష్ జన్మదిన వేడుకలు ముమ్మిడివరం సమైక్యఆంధ్ర శిబిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాదిగ రాజకీయ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు ఆకుమర్తి చిన్న మాదిగ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం బొమ్మి సురేష్ మాట్లాడుతూ మాదిగలకు రావలసిన సమాన హక్కుల కోసం, వర్గీకరణ కోసం మాదిగ రాజకీయ పోరాట సమితి ఆధ్వర్యంలో సంఘాల కతీతంగా పార్టీలకతీతంగా మాదిగలకు ఎలాంటి అవసరం వచ్చినా జాతీయ అధ్యక్షులు ఆకుమర్తి చిన్న మాదిగ ఆదేశాల మేరకు పనిచేస్తానని, భవిష్యత్తులో విజయ వాడలో జరగబోయే సభను జయప్రదం చేయడం కోసం గ్రామ గ్రామాన పర్యటించి నూతన నిర్మాణం చేపట్టి ఉద్యమాన్ని బలోపేతం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సవరపు వెంకటేష్, ఆకుమర్తి విజయ్ కుమార్, సత్తాలకృష్ణ, జొన్నడ అజయ్, శ్రావణ్ కుమార్, పెదపూడి గోపాలకృష్ణ, ముమ్మిడివరపు శివప్రసాద్, దిగుమర్తి శివప్రసాద్, చుట్టుగుళ్ళ వెంకటేష్, లంక కేశవ్, లంక దుర్గారావు, ముమ్మిడివరపు దేవేంద్ర, ఆర్ సురేష్ కుమార్, పెదపూడి చంటి తదితరులు పాల్గొన్నారు.

సుందరమ్మ సత్రం భూములు వేలం పాట నిర్వహించాలి

విశాలాంధ్ర - గోకవరం : 37 ఎకరాల సుందరమ్మ సత్రం భూములు వేలంపాటలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ గోకవరం మండలం, రంప ఎర్రం పాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ ఎండోమెంట్ అధికారులు, మరియు తాసిల్దార్, పోలీసులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో జరిగిన వేలం పాటలో 21 ఎకరాల భూమిని పాడుకున్నవారు డబ్బులు కట్టకుండా రాజకీయ ఒత్తిడితో పైరవీలు చేసుకుని ఆ భూములను విడిచిపెట్టడంలేదని అన్నారు. రూల్ ప్రకారంగా పాట పాడుకున్న రోజునే ఒక సంవత్సరం డబ్బులు ముందుగా చెల్లించవలసి ఉండగా కొంతమంది 21 ఎకరాల భూమికి శిస్తు చెల్లించకుండా వెళ్లిపోయారని, ఆ భూములకు తిరిగి వేలంపాటలు నిర్వహించడంలో ఎండోమెంట్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో గుడిసె చెల్లారావు,గోలి మసలయ్య కడవల అప్పారావు,వల్లపాటి వెంకటలక్ష్మి, డివిజన్ కార్యదర్శి సురేష్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాసాని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రాజానగరం : మనపార్టీ వ్యవస్థాపకులు 93 బీసీ కులాల ఐక్యవేదిక రథసారథి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జన్మదిన వేడుకల్ని 93 బిసి కులాల ఐక్యవేదిక యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.మాజీ ఎమ్మెల్సీ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులైన కాసాని జ్ఞానేశ్వర్ 69వ జనదిన వేడుకల్ని పురస్కరించుకొని మండలకేంద్రమైన రాజానగరంలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు, సిబ్బందికి పండ్లు,తీపి మిఠాయిలు పంచిపెట్టారు. అలాగే కేకు కోసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునసా అప్పారావు మాట్లాడుతూ 93 బిసి కులాలను ఏకతాటిపై నడిపిస్తున్నారని చెప్పారు కాసాని జన్మదిన వేడుకలు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కర్రి శ్రీనువాస్,జిల్లా ఉపాధ్యక్షులు మర్గాని శ్రీనివాస్,సర్పంచ్ తంగెళ్ళ ముసలయ్య,తంగెళ్ల వీరాస్వామి,బుర్ర ముత్యాలు,కోడి రమణ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జిల్లా స్థాయి యోగాసన పోటీలు

విశాలాంధ్ర - నిడదవోలు : రోటరీక్లబ్ నిడదవోలు, జిల్లా యోగా అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన జిల్లా స్థాయి యోగసన పోటీలు శనివారం ముగిసాయి. ముగింపు సభకు రోటరిక్లబ్ అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ బాల్యం నుండే మన మనస్సుపైన, శరీరం పైన పట్టు కలిగి ఉన్నప్పుడే ఆరోగ్య వంతమైన జీవనం గడపవచ్చునని అందుకు యోగ దోహదపడు తుందన్నారు. జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు సి హెచ్ ఆర్ కే వర్మ మాట్లాడు తూ వివిధ కేటగిరీలో సెలెక్ట్ అయిన క్రీడాకారులు వచ్చే నెల 9,10 తేదీలలో కర్నూల్ లో జరుగు 48వ రాష్ట్రస్థాయి యోగ పోటీలకు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కార్యదర్శి ఎస్. చంద్రశేఖర్, రోటరీ క్లబ్ కోశాధికారి కాళ్ళ రాంబాబు, ఎస్.వి. సుబ్బా రావు యోగ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విజేతలకు బహు మతులు, ప్రశంసా పత్రాలు అందచేశారు.

విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని గణపవరం తహసీల్దార్ పీవీఎస్ఎస్ఎన్ లక్ష్మి అన్నారు. శనివారం గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అధ్యక్షత వహించారు. తహసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలి, వాటి విలువలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపక ఇతర సిబ్బంది, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

త్వరలో జెఎన్‌టియుకెలో "ఎసిసిఇ" స్టూడెంట్ సెంటర్ ఏర్పాటు

విశాలాంధ్ర - కాకినాడ : సివిల్ ఇంజనీర్ల నైపుణ్యాభివృద్ధితో పాటు సాంకేతిక అవగాహన పెంచడంలో అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ (ఇండియా) (ఎసిసిఇ(ఐ) ఎంతో కృషిచేస్తోందని జవర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ప్రసాదరాజు అన్నారు. వర్సిటీ సివిల్ ఇంజనీర్ విద్యార్థులకు అవసరమైన అవగాహనా కార్యక్రమాల నిర్వహణతోపాటు సాంకేతిక చర్చలు, భవిష్య త్తులో ఉద్యోగ ఉపాధికల్పనకు దోహదపడే ఎసిసిఇ (ఐ) స్టూడెంట్ సెంటర్ ఏర్పాటుకు త్వరలో నిర్ణయం తీసుకుంటామని విసి అన్నారు. అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ (ఇండియా) కాకినాడ చాప్టర్ తృతీయ వార్షికోత్సవ వేడుకలను స్థానిక జిఆర్‌టి గ్రాంట్‌లో ఘనంగా నిర్వహించారు. విసి జ్యోతి ప్రజ్వలనం చేసి లాంఛనంగా ప్రారంభించారు. సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సివిల్ ఇంజనీర్ల నైపుణ్యం అభివృద్ధిచేసే దిశగా ఈ సంస్థ ఎంతో కృషిచేస్తోందని కాకినాడ వంటి అభివృద్ధి చెందుతున్న నగరానికి సివిల్ ఇంజనీర్ల సహాయ సహకారాలు ఎంతో అవసరమని గుర్తుచేసారు. కాకినాడ చాప్టర్ చైర్మన్ బాదం సుందరరావు మాట్లాడుతూ సాంకేతిక విలువల అభివృద్ధి, సివిల్ ఇంజనీర్లు, నిర్మాణ రంగ కార్మికులు, నిర్మాణరంగం ప్రధాన ఆశయాలను నిలబెట్టే విధంగా నిర్విరామంగా కృషిచేస్తున్నామని చెప్పారు. జెఎన్‌టియుకె వైస్ చాన్సలర్ డాక్టర్ ప్రసాదరాజును బాదం సుందరరావు, దురా ప్రసాద్‌లు ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసారు. ఎమ్‌సి మెంబర్స్ ప్రొఫెసర్ వి రవీంద్ర, ఇంజనీర్ టిబి శ్రీనివాస్, ఇంజనీర్ స్వప్నసాధ చంద్రశేఖర్, ఇంజనీర్ వై సుబ్రహ్మణ్యం, విజయ కృష్ణ, రాంబాబు, రామకృష్ణ, నాగేశ్వరరావు, సూరాడ దుర్గాప్రసాద్, ఎవిఎస్ రాజ, ఎల్ఎస్ సుబ్రహ్మణ్యం, శ్రీహరి, సాయిరామ్, మురళి కృష్ణ, అడపా శ్రీనివాస్, జెఎన్‌టియు సివిల్ విభాధిపతి ప్రొఫెసర్ కోటేశ్వరరావుతో పాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగమేళాలో 15 మంది ఎంపిక

విశాలాంధ్ర- రాజమహేంద్రవరం రూరల్ : జిల్లా కలెక్టరేట్‌లోని వికాస వారి ఆధ్వర్యంలో, శనివారం జరిగిన జాబ్ మేళాకు 35 మంది హాజరయ్యారని జిల్లా కలెక్టర్ కె. మాధవీలత తెలియచేశారు. శనివారం కలెక్టరేట్ నిర్వహించిన ఉద్యోగమేళాలో 15 మంది ఎంపికైనట్లు ఆమె తెలిపారు. నాగు ఇన్ఫోటెక్ 3, ఆదిత్య ఇంజనీరింగ్ సర్వీసెస్ 3, డిక్సన్ కు 9 ఎంపికయ్యారని మాధవీలత తెలిపారు. వికాస మేనేజర్ సత్యనారాయణ, ఆయా కంపెనీల ప్రతినిధులు, పలువురు నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు.

హెచ్‌పి గ్యాస్ ఉచిత సేవా శిబిరం

విశాలాంధ్ర-నూజివీడు: హెచ్‌పి గ్యాస్ ఉచిత సేవా శిబిరాన్ని నూజివీడు లక్ష్మీ ఎంటర్ ప్రైజెస్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అన్నవరంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది గ్యాస్ వినియోగంపై గ్రామస్థులకు అవగాహన కల్పించడంతో పాటు గ్యాస్ వినియోగానికి కావలసిన గృహోపకరణాలను విక్రయించడంతో పాటు నూతన గ్యాస్ కనెక్షన్‌లను అందించారు.

సెల్ టవర్ పెడితే ఊరుకోం

విశాలాంధ్ర - మండపేట : నివాస ప్రాంతాల మధ్య సెల్ టవర్ నిర్మిస్తే చూస్తూ ఊరుకునేది లేదని 16వ వార్డు కౌన్సిలర్ మెండు బాపిరాజు హెచ్చరిం చారు. గొల్లపుంత రోడ్డు పాత బ్రాందీ షాపు సమీపంలో ఉన్న వీధిలో ఓ ప్రముఖ సెల్ కంపెనీకి సంబంధించిన సిగ్నల్ వ్యవస్థ కోసం టవర్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలో అక్కడ ఉన్న స్థానికులు మా వీధిలో సెల్ టవర్ నిర్మించడం కుదరదని అభ్యంతరం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ బాపిరాజు టవర్ నిర్మించే స్థలం వద్ద శనివారం స్థానికులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ సిద్దిరెడ్డి రామకృష్ణతో కలిసి బాపిరాజు మీడియాతో మాట్లాడారు. జనావాసాల మధ్య టవర్ నిర్మించడం కుదరదన్నారు. దీనివల్ల భవిష్యత్తులో అనేక ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు. దీనిపై కమిషనర్ రామ్ కుమార్‌కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ అనుమతి ఇచ్చే ముందు స్థానికుల అభిప్రాయాలు సేకరించాలని అన్నారు. స్థానికుల ఒప్పందం మేరకే మున్సిపల్ అధికారులు టవర్ అనుమతులు ఇవ్వాలని లేని పక్షంలో తాము ఆందోళనను ఉధృతం చేసి అడ్డుకుంటా మని హెచ్చరించారు. జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేయడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో గండి కొండయ్య, గనిశెట్టి సూరిబాబు, కంతంశెట్టి మల్లేశ్, స్థానికులు పాల్గొన్నారు.

సీనియర్ పాత్రికేయుడు బొడ్డుకు మాతృ వియోగం

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట సీనియర్ పాత్రికేయులు బొడ్డు రామారావుకు మాతృ వియోగం కలిగింది. రామారావు తల్లి అయిన బొడ్డు సూరుడు (77) స్వల్ప అనారోగ్యంతో సామర్లకోట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం ఆమె మృతి చెందారు. ఆమె మృతితో కుటుంబీకులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సామర్లకోట మండల శ్రీ భీమేశ్వర జర్నలిస్ట్స్ అసోసియేషన్ నాయకులు, మండల పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు, కౌన్సిలర్ పిట్టా సత్యనారాయణ, అసోసియేషన్ నాయకులు అడపా వెంకటరావు, అలమండ రంగనాథ స్వామి, పెమ్మాడి వీరభద్రరావు, నూతాటి అశోక్, అందుగుల వీర్రాజు, అడపా శ్రీనివాస్, పొలిమాటి విజయ్ కుమార్, పచ్చాకుల రాజు, జి రవిబాబు, పలువురు ప్రజా ప్రతినిదులు పార్థీవ దేహానికి నివాళుల్పించిన రామారావు కుటుంబానికి సంతాపాన్ని తెలిపారు.

సీతారాంపురం కృష్ణాపురం గ్రామాలలో మహాశక్తి ప్రచారం

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని సీతారామపురం, కృష్ణాపురం గ్రామాల్లో శనివారం మహాశక్తి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్‌విఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రంలు మహిళలతో కలసి పాల్గొని రెండు గ్రామాలలో పర్యటించారు. చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్తు గ్యారంటీ, మహాశక్తి పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి ప్రచారం చేశారు. మహిళా శక్తితోనే రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పు రాబోతుందని తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించబోతుందని అప్పలరాజు అన్నారు.

రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడిగా వేమా

విశాలాంధ్ర - రాజోలు : రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడిగా నగరం మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా రెండవ సారి ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి నుండి ఉత్తర్వులు అందాయని వేమా శనివారం రాజోలు లో తెలిపారు. వేమా గతంలో మూడు పర్యాయాలు రాష్ట్ర కార్యదర్శిగాను, దళిత మోర్చా జాతీయ, రాష్ట్ర కార్యదర్శిగాను, జాతీయ మండలి సభ్యునిగాను సేవలందిం చారు. ప్రస్తుతం వేమా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉపాధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహస్తున్నారు. ఆయన రాజోలు మండల బిజెపి కార్యదర్శిగా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించి ఎమ్మెల్యేగా, శాసనసభలో బిజెపి పక్ష ఉపనాయకుడిగా కోనసీమ తోపాటు రాష్ట్ర సమస్యలపై శాసనసభలో తన గళం వినిపించి పలు సమస్యలను పరిష్కరించారు.

ఖైదీలలో సత్ప్రవర్తన రావాలి

విశాలాంధ్ర -కైకలూరు : జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలలో సత్ప్రవర్తన రావాలని సీనియర్ సివిల్ జడ్జి జి షణ్ముఖరావు సూచించారు.సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం ఆయన సబ్ జైల్ విజిట్ చేశారు.దీనిలో భాగంగా ఖైదీలు ఏఏ నేరాల్లో జైలుకు వచ్చారో అడిగి తెలుసుకుని పరివర్తన రాకపోతే జీవితం అంధకారం అవుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాడెం వీర వెంకట సత్యనారాయణ వైస్ ప్రెసిడెంట్ ఎం ఎస్ ఎస్ రాజు జాయింట్ సెక్రెటరీ చావలి శంకర్ శాస్త్రి సీనియర్ న్యాయవాదులు అడ్డగర్ల రాంబాబు, దేవరపల్లి శివప్రసాద్ దేవేంద్ర సబ్ జైల్ సూపరిండెంట్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.